క్లుప్తంగా

వీల్‌చైర్, సహాయకులను ఏర్పాటు చేయాలి

మాకవరపాలెం : ఎన్నికల రోజున దివ్యాంగులకు వీల్‌చైర్‌లు, సహాయకులను ఏర్పాటు చేయాలని మండల దివ్యాంగుల మ్యుచ్యువల్ సొసైటీ చైర్మన్ సతీష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే విషయమై తహసీల్దార్‌కు వినతి పత్రం అందించామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వీల్‌చైర్‌లు, సహాయకులను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పాలనకు జై కొట్టాలి


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సాయిరాం, ఎంపీపీ, తదితరులు

మాకవరపాలెం : సంక్షేమ పాలనకే ప్రజలు జై కొట్టాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోదరుడు, సినీ హీరో సాయిరాం శంకర్ కోరారు. బూరుగుపాలెం శివారు రామారాయుడుపాలెంలో గురువారం స్థానికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, సర్పంచ్ వొబ్బలరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాయిరాం మాట్లాడారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గణేష్‌ను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, సేవాదళ్ మండల అధ్యక్షుడు ఇటంశెట్టి శ్రీను, అధికార ప్రతినిధి భీమిరెడ్డి గోవింద పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మళ్లీ విజయానికి నాంది


మర్రిపాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ సతీమణి పెట్ల కళావతి

నాతవరం : రాజకీయాలకు అతీతంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల లబ్ధిదారులే మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించడం ఖాయమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సతీమణి పెట్ల కళావతి అన్నారు. మర్రిపాలెం గ్రామంలో గురువారం రాత్రి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా మోసం చేశారని గుర్తు చేశారు. డ్వాక్రా అక్కాచెల్లెమ్మలకు సెల్‌ఫోన్లు ఇస్తానని చెప్పి ఏవిధంగా మోసగించాడో మీకు అందరికీ తెలుసన్నారు. ఇప్పుడు అమలు చేయలేని హామీలిచ్చి మరలా మోసం చేయడానికి కుట్ర చేస్తున్నాడన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పింది చెస్తాడు.. చేయగలిగిందే చేస్తాడన్నారు. ఎమ్మెల్యేగా పెట్ల ఉమా శంకర్ గణేష్, అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా బూడి ముత్యాలనాయుడుకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలన్నారు.

చంద్రబాబును నమ్మితే మునిగినట్టే

- ఎన్నికలు ప్రచారంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్


ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండని వృద్ధుడిని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్


ఎర్రవరం గ్రామంలో ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

నాతవరం : చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు చేప్పే మాయ మాటలు నమ్మితే మోసపోయినట్టేనని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఆయన మండలంలో గురువారం ఎ.శరభవరం, ఎం.బి.పట్నం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు యథావిధిగా ఇంటికే వస్తాయన్నారు. 2014లో చంద్రబాబు అనేక హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయక అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచారన్నారు. ఇప్పుడు మళ్లీ గ్రామాల్లోకి వచ్చి మాయ మాటలు చెప్పి మోసం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామంలోనే ప్రజలకు కావలసిన సేవలన్నీ వలంటీర్ల ద్వారా అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో విశాఖలో కేజీహెచ్‌ని తలపించేలా రూ.500 కోట్లతో 650 పడకల ఆస్పత్రి మాకవరపాలెంలో నిర్మాణం జరుగుతుందన్నారు. నాతవరంలో ఈ ఏడాది జూనియర్ కాలేజీ మంజూరు చేశానని అన్నారు. అయ్యన్న మంత్రిగా పనిచేసినా నియోజకవర్గానికి చేసిందేమీ లేద రు. ఈ నెల 13న పోలింగ్ రోజున ఎమ్మెల్యేగా తనకు, పార్లమెంటు సభ్యుడిగా బూడి ముత్యాలనాయుడుకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ పైల సునీల్, మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరు అడిగర్ల నాయుడు ఎం.బి.పట్నం సర్పంచ్ కాళ్ల ఝాన్సీరాణి, ఎంపీటీసీ సభ్యుడు పల్లి లచ్చబాబు, వ్యవసాయశాఖ విశ్రాంత జేడీ వర్రే వెంకటేశ్వరరావు, బూత్ కమిటీ సభ్యుడు కర్రి వెంకటరమణ, పార్టీ నాయకులు ఎ.రామునాయుడు, పవన్, గన్నవరం ఏపీసీఎస్ పర్సన్ ఇంఛార్జి గొర్లె వరహాలబాబు, కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పోతురాజు, సర్పింగరావు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు ఉలబాల శ్రీను, ఇట్టంశెట్టి గోవిందరావు, సాంబమూర్తి, ఇట్టంశెట్టి శ్రీను, సిద్దాబత్తుల వెంకటరమణ, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు కామిరెడ్డి లక్ష్మి, ఎంపీటీసీ ఇనపసప్పల పుష్ప పాల్గొన్నారు.

గొలుగొండ : నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం రాత్రి కొమిర, ఏటి గైరంపేట, పాలకపాడు, పుత్తడిగైరంపేట, ఎర్రవరం, చీడిగుమ్మల గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడిగుమ్మల ప్రాంతంలో రూ.2 కోట్లతో పీహెచ్‌సీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నానని అన్నారు. మాకవరపాలెంలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో అన్ని ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఆరిల్లోవ రోడ్డు పూర్తి చేయడంతో గొలుగొండ ప్రజల సమస్య తీరిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, వైద్యులు డా.లక్ష్మీకాంత్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, సర్పంచ్‌లు రాజుబాబు, రాజాన పద్మ, చిన్నబ్బాయి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టండి


పాల్మన్‌పేటలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులు ప్రచారం


అరట్లకోటలో వ్యాన్‌పై ప్రచారం నిర్వహిస్తున్న కంబాల జోగులు

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ పాలనకు ఓటర్లు అందరూ మళ్లీ పట్టం గట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలో గల ఈదటం, అరట్లకోట, పాల్మన్‌పేట, కుమారపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు కలిసి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈదటం గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో ఓటర్లు అందరూ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. పలువురు ఓటర్లకు ఈవీఎంలపై ఏవిధంగా ఓటింగ్ చేయాలో అవగాహన కల్పించారు. అరట్లకోట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పాల్మన్‌పేట గ్రామంలో రాత్రి అయినప్పటికీ ప్రచారం నిర్వహించారు. కుమారపురం, పెద్దూరు రత్నయ్యమ్మపేటలో కూడా ప్రచారం నిర్వహించారు. మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నది, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న ప్రభుత్వం మళ్లీ వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. నియోజవర్గాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షుడు తూము రాజుబాబు, తూము రమణ, ఎద్దు గుణశీల, గర్లంక వెంకటసూరి, పాల్మన్‌పేటలో సర్పంచ్ కోడ కోటేశ్వరరావు, కుమారపురంలో నీలాపు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


కె.వెంకటాపురలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్

కె.వెంకటాపురంలో ఇంటింటా ప్రచారం

కోటవురట్ల : ఫ్యాను గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులును మంచి మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ కోరారు. కె.వెంకటాపురంలో పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు పేదలను బతకనీయడని, కోవిడ్ వంటి కష్టకాలంలో కూడా ప్రతి కుటుంబాన్ని ఆదుకున్న జగనన్ననే మళ్లీ సీఎంగా చేసుకోవాలని కోరారు.

మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే


విలేకరులతో మాట్లాడుతున్న ఆడారి కిశోర్

ఎస్.రాయవరం : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆడారి కిశోర్ అన్నారు. అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయం వద్ద గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు అమలు చేసి, ప్రజలకు మేలు చేకూర్చారన్నారు. క్లారిటీ లేని టీడీపీ, జనసేన, బీజేపీ ఇచ్చే హామీలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 2014లో అలాగే ప్రజలు మోసపోయే పథకాలు ప్రకటించి ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ఇప్పుడు అదే విధంగా చెప్పి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో పరిపాలన అందించే సచివాలయ వ్యవస్థ దేశంలో చాలా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోనున్నాయని చెప్పారు. అనకాపల్లిలో సీఎం రమేష్ లాంటి వ్యక్తులు ఎవరికి మేలు చేస్తారో ప్రజలకు తెలుసన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలిచి మరోమారు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోనికి వస్తే రాబోయే పరిపాలన మరింత పారదర్శకంగా మారుతుందన్నారు. రాష్ట్రంలో వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, పాయకరావుపేటలో కంబాల జోగులు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మధువర్మ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలకం

కలెక్టర్, జిల్లా ఎస్పీ వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీలు

నక్కపల్లి : ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ రవిపట్టానశెట్టి, ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. గురువారం నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో సెక్టోరల్‌అధికారుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులకు మినిస్టీరియల్ అధికారాలు ఉన్నాయన్నారు. స్ట్రాంగ్ రూముల నుంచి ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రిని తీసుకెళ్లడం మొదలు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసి తిరిగి వాటిని సరంజామాతో సహా రిసెప్షన్ కేంద్రాలకు సురక్షితంగా తీసుకు వచ్చేవరకు సెక్టోరల్ అధికారులు బాధ్యత వహించాలన్నారు. రూట్ ఆఫీసర్ల సహకారంతో పోలింగ్ సిబ్బందిని బూత్‌లకు చేర్చడం, వారికి అనువైన పరిస్థితులను కల్పించడం చేయాలన్నారు. మార్గమధ్యంలో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడినా వెంటనే పరిష్కరించాలన్నారు. సెక్టోరల్ అధికారులు వారి పరిధిలో గల గ్రామాల్లో రాజకీయ వాతావరణం, శాంతి భద్రతల పరిస్థితి క్షుణ్ణంగా తెలుసుకుని ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజలను, సిబ్బందిని సమన్వయం చేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు


మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

నాతవరం : ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిపించేందుకు అన్ని వర్గాలు వారు సహకరించాలని నర్సీపట్నం రూరల్ సీఐ హరి అన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో గురువారం నాతవరం ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో పారా మిలటరీ బలగాలు, సుమారు 100 మందితో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం గ్రామాల్లో ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు తగు జాగ్రత్తలు చేపట్టామన్నారు. నర్సీపట్నం రూరల్ పరిధిలో అన్ని గ్రామ పంచాయతీల్లో బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మద్యం, డబ్బులు రవాణా చేయకుండా ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామన్నారు.

జగనన్న కాలనీలో చురుగ్గా ఎన్నికల ప్రచారం


జగనన్న కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పాయకరావుపేట : పట్టణ పరిధిలో గల జగనన్న కాలనీలో నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం చురుగ్గా నిర్వహించారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మహేష్ ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యేగా కంబాల జోగులును, ఎంపీగా బూడి ముత్యాల నాయుడును ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో పంచాయతీ సభ్యులు సతీష్, మాజీ సభ్యులు నాగసూరి, నాయకులు సత్తిబాబు, వీరబాబు, తులసీరామ్, వరలక్ష్మి, సీతారత్నం పాల్గొన్నారు.

పోలీసుల కవాతు


ఇందిరా కాలనీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

పాయకరావుపేట : ఈ నెల 13న జరగబోయే ఎన్నికలు సందర్భంగా 40 మంది సీఆర్‌పీఎస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ బి.జోగారావు తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండడం కోసం ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంలో గల ఎల్‌టీ కాలనీ, ఇందిరాకాలనీ, దుర్గాకాలనీల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.

తుది దశకు రహదారి పనులు


కె.వెంకటాపురంలో రహదారి నిర్మాణ పనులు

కోటవురట్ల : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక మండలంలో రహదారులు బాగుపడ్డాయి. నర్సీపట్నం-రేవుపోలవరం రోడ్డును రూ.8 కోట్లతో, జల్లూరు-రామచంద్రపాలెం రహదారిని రూ.2 కోట్లు, అల్లుమియ్యపాలెం రహదారి రూ.2.30 కోట్లు, అణుకు రహదారిని రూ.50లక్షలతో అభివృద్ధి చేశారు. కె.వెంకటాపురం రోడ్డుకు సంబంధించి సబ్ స్టేషన్ నుంచి విశ్వనాథపురం జంక్షన్ వరకు రూ.2.60 కోట్లతో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం రహదారి నిర్మాణం చివరిదశకు చేరుకుంది. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.